
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త


## నిత్యాన్నదానానికి వేమిరెడ్డి దంపతుల భారీ విరాళం



**నెల్లూరురూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సీతారామపురం మండలంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ దేవి సమేత ఘటిక సిద్దేశ్వరస్వామి వారి ఆలయంలో నిత్యాన్నదానానికి రూ.5లక్షల విరాళం అందించారు. నెల్లూరు నగరంలోని విపిఆర్ నివా సంలో ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు చిన్నకాశయ్య, సుబ్బరాయుడు వేమిరెడ్డి దంపతులను శివ రాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్యాన్నదానానికి వేమిరెడ్డి దంపతులు రూ.5లక్షల విరాళం అందజేశారు. ఏటా శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు వేమిరెడ్డి దంపతులు వసతులు కల్పిస్తున్నారు. భక్తులు సౌకర్యార్థం 2017 లోనే విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వాటర్ ప్లాంట్ ఇప్పటికీ నిరంతరాయంగాపనిచేసోత్తుంది. వేమిరెడ్డి సహాయం పై అర్చకులు హర్షం వ్యక్తంచేశారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వేమిరెడ్డి దంపతులు సూచించారు

## మంత్రి నారా లోకేష్‌ను సత్కరించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ, ఐటి మంత్రి నారా లోకేష్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి కలిసి ఆయనను సత్కరించారు. పూలబొకె అందచేశారు. మంత్రి నారాలోకేష్ దగుమాటిని ఆప్యాయతగా పలకరించి ముచ్చటించారు. ఆదివారం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడు (దీప-వెంకటరావుల కుమారుడు) విష్ణు రిసెప్షన్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

## దత్తాత్రేయకి స్వాగతం పలికిన సోమిరెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకి తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, మాజీ శాసన మండలి సభ్యుడు, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆయనకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయని ఆత్మీయంగా పలకరిస్తూ ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్చాన్ని అందజేసి సన్మానించాడు. సోమిరెడ్డి చద్రమోహన్‌రెడ్డితో పాటు ఈ స్వాగత కార్యక్రమంలో పలువురు టీడీపీ నెల్లూరు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## లోకేష్‌కి స్వాగతం పలికిన సోమిరెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌బాబుని రేణిగుంట విమానాశ్రమంలో పార్టీ పొలిట్ సభ్యులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికాడు. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమడు విష్ణు వివాహ రిసెప్షన్‌కు హాజరై నారా లోకేష్ బాబుతో కలిసి నూతన దంపతులను ఆశీర్వదించిన సోమిరెడ్డి.

## వివాహ రిసెప్షన్‌కు హాజరైన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** మాజీ రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మనుమడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిదంపతులు హాజరయ్యారు. ఆదివారం వెంకటాచలంలోని స్వర్ణ భారతి ట్రస్ట్ ఆవరణంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడుని కలిసిన కొద్ది సేపు ముచ్చటించారు. వేమిరెడ్డి దంపతుల వెంట దీపవెంకట్, కామినేని శ్రీనివాసరావు, ఇతర ముఖ్యులు ఉన్నారు.

## మీ తీరు మార్చుకోరా ?



**కోవూరు, ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో ముద్దాయిలుగా, నిందితులుగా, రౌడీలుగా, కేడీలుగా నమోదై ఉన్న వారు ఎన్నిసార్లు చెప్పినా తమ తీరు మార్చుకోలేదని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పేర్కొన్నారు. కోవూరు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం పోలీసు ఉన్నతాధికారుల మేరకు రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనైనా తమ తీరు మార్చుకుని మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

## పేదల ఆరోగ్య విషయంలో రాజీ పడని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



**కందుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** రాష్ట్రంలో పేదల ఆ రోగ్య విషయంలో కూటమి ప్రభు త్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంత మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్ట డానికైనా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం వివిధ ఆరోగ్య సమస్యలతో బాధప డుతున్న 20 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వం౯రావు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహారించిందని, ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షల రూపాయల్లో ఖర్చు పెట్టి వైద్యం చేపించుకున్నప్పటికి ము ఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఒక్క రూపాయి కూడా చెల్లించని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వాసుపత్రిలో ప్రజల కు సరైన వసతులు కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది పేద కుటుంబాలకు కూటమి ప్రభు త్వం ఆర్థిక భరోసా అందిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి తెలియజేశారు. 20 మందికి రూ. 19,01,127 రూపాయలను చెక్కుల రూపంలో లబ్దిదారులకు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండలపార్టీ అధ్యక్షులు నార్నెరోశయ్య, వావిలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షు లు మాదాల లక్ష్మీ నరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నాయకులు చిలక పాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీను, చెరుకూరి సూర్యనారాయణ, గుమ్మడి బ్రహ్మయ్య, అమరనేని రాములు, కొల్లి అవినాష్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఫిబ్రవరి 16ప్ర భాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 1199 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తు తం జలాశయంలో62.907 టి ఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2650, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.453 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే దంపతుల ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### హర్యాన గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి నారాయణ



**నెల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని హర్యాన గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలు పేర్కొన్నారు. హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి మహాత్మ జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహానికి ఆవిష్కరించిన మంత్రి నారాయణ. బండారు ఈశ్వరమ్మ పొదుపు గ్రూపు వారి సౌజన్యంతో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని పుప్పల వీదిలోని సత్రం బడి(యడ్లపల్లి వెంకటేశ్వర్లు నగర పాలక ఉన్నత పాఠశాల) ఆవరణలో ఏర్పాటు చేసిన పూలే దంపతుల విగ్రహాలను హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర పురపాలక శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దులన అజీజ్, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆర్డీఓ అనూష, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పొదుపు గ్రూపు సభ్యులు పాఠశాల విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికి గరవ్నర్ దత్తాత్రేయను, మంత్రి నారాయణను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సారిగా మహిళలు చదువుకోవాలని సంకల్పించిన ఆదర్శమూర్తులు పూలే దంపతులు అని అన్నారు. పూలే దంపతుల విగ్రహాలను మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సమానత్వానికి పూలే దంపతులు ఎనలేని కృషి చేశారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ పూలే దంపతుల విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశానికి ఎనలేని సేవలందించి ఆదర్శంగా నిలిచిన మహాత్మ పూలే రావు సావిత్రిబాయి పూలే దంపతులు అని అన్నారు. దేశ ప్రజల ఐక్యమత్యంతో సామాజిక న్యాయం సాధ్యమన్నారు.

## జిమ్ ఎక్విప్‌మెంట్ల ఏర్పాటుకు ఆదేశాలు

- వ్యాయామంతో ఆరోగ్యం
- చంద్రబాబు ఆదేశాలతో పార్కుల పునరుద్దరణ
- స్పష్టం చేసిన మంత్రి నారాయణ



**నెల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ ఆదేశించారు. ఆదివారం నగరంలోని 5వ డివిజన్ పరిధిలో ఎస్వీఆర్ పార్కుతో పాటు, 14వ డివిజన్‌లోని మాగుంట సుబ్బరామిరెడ్డి ఉద్యానవనంలో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటును ఆదివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ సూర్యతేజ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రినారాయణ 2014 లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 100 పార్కుల పునరుద్దరణకు సంకల్పించామని, గత వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని వివరించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పార్కులలోని ఆట వస్తువులు మూలన పడ్డాయని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తిరిగి వాటిని పునరుద్దరిస్తున్నామని నారాయణ వెల్లడించారు. 30 రోజుల్లోగా జిమ్ ఎక్విప్‌మెంట్‌ను పార్కుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల్లో క్రీడా మైదానాల ఆధునీకరణకు చర్యలు చేపట్టామని మంత్రి వివరించారు. సంతపేట ఉన్న గుంటబడిలో ఉన్న అతి పెద్ద మైదానాన్ని కోటి రూపాయలు నిధులు ఎచ్చించి ఆధునీకరిస్తున్నామని నారాయణ వెల్లడించారు. కొన్ని ఆట స్థలాలలో బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్ కోర్టులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ పాఠశాలలో స్వచ్ఛ భారత్ నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్ మున్సిపల్ పాఠశాలలో స్వచ్ఛ భారత్ నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్, కార్పొరేషన్ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం కేంద్రం అందించిన నిధులను వెనక్కి పంపిందని నారాయణ ఆరోపించారు. 165 కోట్ల హడ్కో నిధులతో సంఘం బ్యారేజీ వద్ద స్వచ్ఛమైన తాగునీరు, నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తిరిగి పునరుద్దరిస్తామన్నాడు. నెల్లూరు నగరంలో మూడు వేల వీది లైట్లను ఏర్పాటు చేయనున్నామన్నాడు. గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఖజానాఖాళీ అయిందని, దీంతో ప్రజలపై చాలా ఆర్థిక భారంపడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. చంద్రబా బునా యుడు అపార అనుభవంతో ఇచ్చిన మామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని ఆయన తెలియజేశాడు. రాష్ట్రం ఆర్థికంగా బలపడాలంటే ప్రజల ఆరోగ్యంగా ఉండాలన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు దేశ విదేశాల్లో అధ్యయనం చేశామని, ఈనెల 25న నెల్లూరులో కూడా ఆ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలవను న్నట్లు తెలిపారు. మొదటి విడతగా విశాఖ పట్నం గుంటూరులో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలి



**కావలి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిఒక్కరూ ప్రతినిత్యం మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట్రుష్ణారెడ్డి తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో ఆదివారం పుస్తక రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన "భారత స్వాతంత్రోద్యమంలో ఆంధ్ర ముస్లింయోధులు" పుస్తకాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలబాటలో పయనించాలని కులమతాలు, బేధాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఇలాంటి పుస్తకాలను రచించడం ఎంతో శుభపరిణామమని ఆయన కొనియాడారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా ఇలాంటి మంచి పుస్తకాలను ఇంకారచించి ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్‌ను ఎమ్మెల్యే దగుమాటి దుశ్శాలువాతో సత్కరించి అభినం దిం చారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎస్‌కె.మస్తాన్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఎ గౌరవాద్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ ఎఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, ప్రాసప్రవీణ, టిడిపినేత అన్నదాత మణి, పుస్తక పరిచయకర్త ఈతకోట సుబ్బారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చాకలికొండ శారద, పి.ఐ.జాఫర్‌ఖాన్, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి ఎస్‌కె.బాష, రోటరీక్లబ్ కార్యదర్శి మొగల్ సలీంబేగ్, రెడ్‌క్రాస్ బాధ్యులు డాకారపు రవిప్రకాష్, రాష్ట్ర మైనారిటి కార్పొరేషన్ మాజీ డైరక్టర్ సర్దార్ కిర్మాణి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్.రషీద్, ఎస్‌కె.కరిముల్లా, జనవిజ్ఞానవేదిక అద్యక్షులు తోట వెంకటేశ్వర్లు, అభ్యుదయవాదులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్రర్ రైటర్, రివర్స్ రైటర్ దస్తగిరిని, ఎస్‌కె.మస్తాన్‌లను ఎమ్మెల్యే దగుమాటి దుశ్శాలువాలతో సత్కరించారు.

## పరీక్షకేంద్రాలను తనిఖీచేసిన ఆర్ఐఓ



**నెల్లూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** ఫిబ్రవరి 5 వ తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షల్లో ఆదివారంనాటికి 15వొకేషనల్, 64 జనరల్ కేంద్రాలలో పరీక్షలు పూర్తయ్యాయని, మిగిలిన 07 వొకేషనల్, 57 జనరల్ సైన్స్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఈ పరీక్షలు 19వ తేదీకి ము గుస్తా యని ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాం తీయ పర్యవేక్షణాధికారి (RIO) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలియజేశారు. ఆదివారం నగరంలోని పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీచేసారు.. ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతూ...ప్రాక్టికల్ ఎగ్జామి నర్లు, చీఫ్, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లును ,ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ, జిల్లా పరీక్షల కమిటీ నిరంతర సహకారంతో ప్రశాంతంగా పరీక్షలు జరిపిస్తున్నామని, పరీక్షల నిర్వహణకు సం బంధించి వస్తున్న అపోహాలు, ఆరోపణలపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని (RIO) విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు పట్టణంలోని అరవిందనగర్ లోని3నారాయణ, భక్తవత్సలనగర్‌లోని విశ్వసాయి, పడారుపల్లి లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల్ని సందర్శించిన శ్రీనివాసులు, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణను CC కెమెరాల రికార్డులను పరిశీలించి పరీక్షలు మరింత పటిష్టంగా నిర్వహించడానికి సంబందిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాగా ఆదివారం ఉదయం జరిగిన పరీక్షలకు 3068 మంది విద్యార్థులకు గాను 80 మంది గైర్హాజరు అయ్యారు. కాగా 2988 మందిహాజరయ్యారు..అదేవిధంగా మధ్యాహ్నంజరిగిన పరీక్షలో 2494 మందిగాను56 మంది గైర్హాజరుకాగా 2438 మంది హాజర య్యారని RIO తెలియజేశారు.

## రాష్ట్రముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు, అధికారులకు ధన్యవాదాలు

- కందుకూరు మున్సిపాలిటీ రూ.50కోట్ల రూపాయలు నిధులు
- నియోజకవర్గంలో ఉన్న గర్భ కండ్రిక భూముల పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు
- జీవో విడుదలపై హర్షం వ్యక్తం
- ఎమ్మెల్యే




**కందుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన విజయవంతం చేసిన కందుకూరు నియోజకవర్గం ప్రజలకు, అధికారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలపై గత ప్రభుత్వం చెత్త పన్ను వేయగా కూటమి ప్రభుత్వం వచ్చాక పన్ను రద్దు చేసి చెత్త నుండి సంపద సృష్టించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. పట్టణంలో గతప్రభుత్వంలోడంపింగ్ యార్డునందు 26000 టన్నుల చెత్తను వదిలివెళ్లారని, అదితక్కువ కాలంలో చెత్తను ఆ ప్రాంతంలో తీసివేసి ఆ ప్రాంతాన్ని పరి శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు. పట్టణ ప్రజలు చెత్త ను తడి, పొడి చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ శానిటరి వర్కర్లకు అందజేయాలని ప్రజలనుకోరారు. కందుకూరు పురపాలక సంఘంలో మౌలిక వస తులు కల్పన కొరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కందుకూరు విచ్చేసిన ముఖ్యమంత్రి రూ.50కోట్ల రూపాయలు నిధులువిడుదల చేశారని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో ఎన్నో దశాబ్దాల నుంచి సమస్యగా ఉన్న గర్భకండ్రిక భూముల పరిష్కారానికి జీవో విడుదల చేసి శాశ్వత పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండలపార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నెరోశయ్య, వలెటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులుమాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర పార్టీ నాయకులుచిలకపాటి మధు, చదలవాడకొండయ్య, బెజవాడప్రసాద్, ముచ్చుశ్రీనివాసరావు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్ల విషయంలో అలసత్వం వద్దు



**కోవూరు,ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** కోవూరు సబ్ ట్రెజరీ పరిధిలో మొత్తం 1460 మంది పింఛన్‌దారులు ఉన్నారని, ఇప్పటివరకు 1131 మంది మాత్రమే తమ లైఫ్ సర్టిఫికెట్లు అందజేశారని, మిగిలిన వారు కూడా త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా 337 మంది తమ లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాల్సి ఉందని, ఫిబ్రవరి 28 లోగా వారంతా అందజేయాలన్నారు. లేనిపక్షంలో మార్చి నెలలో వారికి వారి వారి ఖాతాలో పించన్ నిధులు మంజూ కావన్నారు. పింఛన్‌దారులు జీవన్ ప్రమాణ్ యాప్‌లో కానీ, ఎస్టీవో కార్యాలయానికి వచ్చి గానీ లైఫ్ సర్టిఫికెట్లను అందజేయవచ్చున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రసన్న



**కోవూరు,ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** నెల్లూరులోని పప్పులవీధిలో గల పాండురంగ అన్నదాన సమాజంలో ఆదివారం విడవలూరు మండలం రామతీర్థం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గ్రంధి సుబ్బారావు కుమారుడు సాయి రేవంత్ కుమార్, యశస్విని సాయి అఖిలల కళ్యాణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరై వధూవరులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, విడవలూరు మండల పార్టీ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గిరిజనుల మధ్య లౌక్య పుట్టినరోజు వేడుకలు



**కావలిరూరల్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, తాటికొండ నవీన్, సౌమ్య దంపతుల కుమార్తె తాటికొండ లౌక్య పుట్టినరోజు వేడుకలు ఆదివారం కావలి ముసునూరు మర్రి చెట్టు గిరిజనకాలనీలోని కొత్త గిరిజన కాలనీలో ఘనంగా నిర్వహించి గిరిజనులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడారు. లౌక్య పుట్టినరోజు సందర్భంగా గిరిజన ప్రజలకు అన్నదానం చేయడం అభినందనీయమని తెలియచేశారు. పుట్టినరోజు వేడుకలు గిరిజనుల మధ్య జరుపుకోవడానికి ముఖ్య ఉద్దేశం వారందరూ నిరుపేదలైనందున వారిలో సామాజిక చైతన్యాన్ని కల్పించి ఒక్కపూట భోజన సదుపాయం కల్పించాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. లౌక్య తండ్రి లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ ఉన్నత విద్యను అభ్యసించి అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లౌక్య తల్లిదండ్రులు తాటికొండ నవీన్, సౌమ్య, లైఫ్‌లైన్ ఫౌండేషన్ సభ్యులు స్రవంతి, శశాంక్, సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## సాయికుమార్‌ను పరామర్శించిన మాలకొండారెడ్డి



**కావలిరూరల్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పి.ఎ సాయికుమార్ సర్వైకల్ సమస్యతో బాధపడుతూ అపోలో వైద్యశాలలో చికిత్స చేయించుకుని కావలిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నందున కావలి లోక్ అదాలత్ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి, టిడిపి నాయకులు తుమ్మల కృష్ణలు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కోరడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడు (దీప-వెంకటరావుల కుమారుడు) విష్ణు రిసెప్షన్ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆదివారం నెల్లూరుజిల్లా వెంకటాచలం స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపినేతలు గురుదేవ్, తిరివీధి ప్రసాద్, అలహర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, బిజెపి యువమోర్చ రాష్ట్రనేత కంచర్ల మురళికృష్ణనాయుడు, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో కావలి ఎమ్మెల్యే దగుమాటి కొద్దిసేపు ముచ్చటించారు.

## పలువురు టిడిపి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం పలువురు టిడిపి కుటుంబాలవారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. కావలిరూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితి కుమ్మరపాలెం గ్రామంలో టిడిపి పార్టీ నాయకుడు తాతా శివ తండ్రి పెద వెంకయ్య అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకుని ఎమ్మెల్యే దగుమాటి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

**-వెంకయ్య భార్య రాజమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే...**కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం కుమ్మరపాలెం గ్రామంలో టిడిపి పార్టీకి చెందిన పొన్నగంటి వెంకయ్య భార్యరాజమ్మ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**-సింగిరిగిరిపాలెంలో...**కావలిరూరల్ మండల అన్నగారిపాలెం పంచాయితి సింగిరిగిరిపాలెం గ్రామంలో టిడిపి కార్యకర్త నారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆయన నివాసానికి ఎమ్మెల్యే వెళ్లారు. కుటుంబానికి అండగాఉంటానని భరోసా ఇచ్చారు.

**-కొనదినె గ్రామంలో...**కొనదినె గ్రామంలో టిడిపిపార్టీకి చెందిన జంపాని అజయ్ తల్లి పద్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకటరావు, మాజీ ఎఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, టిడిపి నేతలు పులి సుధాకర్, సోమయ్యగారి రమణ, ఉప్పాల దినేష్,పులి నారాయణ,పులి రమేష్, తాతా శ్రీనివాసులు, తాతా అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అరవపాళెంలో సిసి కెమెరాలు ఏర్పాటు



**సంగం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** సంగం మండలం అరవపాళెం గ్రామంలో బి.రమేష్ దాతృత్వంతో నాలుగు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతు అరవపాళెంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలో వెంగారెడ్డిపాళెంలో, పడమటిపాళెంలో, జంగాల కండ్రిలో,అమరపునాయుడు కండ్రికలో,సంగం టౌన్‌లో కొన్ని చోట్ల, దువ్వూరు గ్రామంలో దాతల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు కూడా సిసికెమెరాల నిఘాలో ఉన్నామన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఎస్ఐ రాజేష్ సూచించారు. మిగిలిన గ్రామాలలో కూడా సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలని ఆయన కోరారు.

## వైకాపా నేత సోదరుడు మృతి : మాజీ మంత్రి ప్రసన్న



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** కొడవలూరు మండలం రెడ్డి పాలెం గ్రామానికి చెందిన వైకాపా నేత నీలకంఠ శ్రీధర్ రెడ్డి సోదరుడు హరి రెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందాడు. మాజీ మంత్రి నలపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీర చలపతిరావు, కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు చిమ్మట శేషగిరి, జిల్లా వైఎస్ఆర్‌సిపి యాక్టివిటీ సెక్రటరీ నలుబోలు సుబ్బారెడ్డి, విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్ రెడ్డి ఉన్నారు.

## తహశీల్దార్‌వివాహ శుభాకాంక్షలు : మందిపాటి



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** కొడవలూరు తహశీల్దార్ కందుల స్ఫూర్తి రెడ్డి, వరుడు నూకా అన్వేష్ కుమార్ రెడ్డి వివాహ వేడుకలలో నెల్లూరు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, యల్లాయపాలెం ఎంపిటిసి గరికిపాటి రాజేంద్రల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విశిష్ట సంఖ్య నమోదు: ఏవో వెంకట కృష్ణయ్య



**విడవలూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టి పథకాలు రైతులు పొందాలంటే విశిష్ట సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయాలి తద్వారా పథకాలకు అర్హులు కావడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య పేర్కొన్నారు. గాదెలదిన్నె, వరిణి గ్రామ పంచాయితీలో రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో రైతుల పొందే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నగదు అలాగే ప్రభుత్వం నుండి వచ్చే పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే రైతుల వద్ద పత్రాలు పొంది విశిష్ట సంఖ్య నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సాయి, మహేష్, వెన్నెల, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణ మట్టి తరలిస్తే కఠిన చర్యలు :తహశీల్దార్



**విడవలూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండలంలో మట్టి తరలింపుకు అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కె. చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పట్టా భూముల్లో ఏ గ్రామంలో అయినా మట్టి తరలించాలంటే అనుమతులు పొందాలి. ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భవాని అలంకారంలో అంకమ్మ తల్లి



**విడవలూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** గ్రామ దేవతగా కొలువై వెలసియున్న అంకమ్మ తల్లికి ఆదివారం పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, వివిధ రకాల అలంకరణ చేశారు. సాయంకాలం అభిషేకం, కంకుమార్చన పూల అలంకరణ, రాత్రి పల్లకి సేవ, భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు ఆలపించారు. భక్తులకు అమ్మవారి భవాని రూపంలో దర్శనమిచ్చారు. తీర్థప్రసాదాలు భక్తులకు ఆలయ సేవకులు అందజేశారు. ఆలయ అర్చకులు కొర్నాగిరి, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## 22న జరిగే బ్రహోత్సవాలకు ఏర్పాట్లు



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ గంగా పార్వతి సమతే ఉదయ కళేశ్వర స్వామి, అమ్మవార్లకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయానికి ముస్తాబులు అంగరంగ వైభవంగా ముందస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి బండి శాంతయ్య తెలిపారు. కొడవలూరు మండలం గండవరం గ్రామంలో వెలసియున్న ఉదయ కాళేశ్వర స్వామికి ఈ నెల 22వ తేదీ నుండి మార్చి 2 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నవి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టంగా తగిన ఏర్పాట్లు, మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.

## శివాలయంలో శ్రీమృత్యుంజయ అమృత అఘోర పాశుపత మహాయజ్ఞం



**దగదర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** శివాలయం నందు లోక కళ్యాణార్ధం శ్రీ మృత్యుంజయ అమృత అఘోర పాశుపత మహాయజ్ఞం జరిగింది. వందల సంఖ్యలో భక్తులు వచ్చి యజ్ఞంలో పాల్గొన్నారు. యజ్ఞం చేస్తే భక్తులకు రాజయోగం శీఘ్రంగా, విద్యార్ధులకు విద్యా ప్రాప్తి అఖండంగా ప్రసాదిస్తుందని, సకల కార్యములను శీఘ్రంగా సకల ఐశ్వర్యములను కురిపించుటలో సాటిలేని యజ్ఞం ఉద్యోగులను ఉన్నత స్థాయి అధికారం వైపు శీఘ్రంగా తీసుకెళ్తుందని, రోగాలను తొలగించి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని, వ్యాపారస్తులకు వ్యాపారంలో విజయం లాభం, కుటుంబంలో కలహాలను నివారించి, వివాహం కాని వారికి వివాహం, సంతానంలేని వారికి సంతానం ఇలాఎన్నో కలుగుతాయని అధిక సంఖ్యలో భక్తులు యజ్ఞంలో పాల్గొన్నారు. కిషోర్ స్వామి ఆధ్వర్యంలో జరిగింది.

## ప్రమాదపుటంచున విద్యుత్ తీగలు;ప్రమాదం జరిగేతప్ప పంటించుకోరా?



**కొండాపురం(కలిగిరి)పిబ్రవరి16,ప్రభాతవార్త;** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేయాల్సిన బాద్యత అధికారులది .కానీ ప్రజలు ఎలాపోతే మాకేంటంటూ పనులు చక్కబెట్టుకోని పోతున్న అధికారులపై పైస్థాయి అధికారులైనా చర్యలు తీసుకొని ప్రజలక ఏఇబ్బంది కలుగకుండా చూడాలి. వివరాల్లోకి వెళ్తే లింగసముద్రం మండలం కొండాపురం మండలం మీదుగా కలిగిరి మండలం వరకు ఆర్అండ్‌బి డబల్ రోడ్డు పనులు అధికారుల పర్యవేక్ష ణలో డబల్‌రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. అయితే పనుల సంగతి అలా ఉంచితే సంభందిత కాంట్రాక్టరుగానీ, సంభందిత అధికారులగానీ ప్రజలి బ్బందులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గతంలో ఉన్నరోడ్డుఆనుకొని విధ్యుత్‌శాఖ అదికారులు విధ్యుత స్తంబాలను వేసి ఉన్నారు. అప్పుడు ఉన్న రొడ్డు పరిస్తితికి విద్యుత్ లైన్లు సమాంతరంగా ఉండడంతో పెద్ద ఇబ్బందులు తలెత్తలేదు. పైగా అప్పుడు సింగిల్ లైన్ రోడ్డుకావడంతో విద్యుత్ లైన్లు దూరంగా ఉన్నాయి.కానీ ఇప్పుడు డబల్‌రోడ్డు వెడల్పు, ఎత్తులేవడంతో ప్రస్తుతం విధ్యుత్ స్తంబాలు ఎత్తుతక్కువగా, రోడ్డుపక్కనే మారాయి. దీనివల్ల ఏదైనా లోడులారీలు, పశుగ్రాసం ట్రాక్టర్లు వచ్చినప్పుడు విధ్యుత్ లైన్లకు తగిలే ప్రమాదం పొంచిఉంది. దీనితో ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఇన్నాయి. కానీ రోడ్డువేసే క్రాంట్రాక్టర్‌గానీ, సంభందిత అధికారులుకానీ విధ్యుత్ స్తంబాల విషయంలో మకెందుకులే అని వ్యవహరిస్తున్నారని, ప్రజలు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలుఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ రోడు వేయడం పూర్తయిన వెంటనే అధికారులు బిల్లులు చేస్తారని, బిల్లులు తీసుకున్నకాంట్రాక్టర్‌గానీ, రోడ్డుకు సంభందించిన అధికారులుకానీ జరిగే ప్రమాదాలను పట్టించుకోరని ఆరోపణలు వస్తున్నాయి.రోడ్డుపనులకు సంభందించిన కాంట్రాక్టర్ ముందుగా విధ్యుత్ శాఖవారికి తెలియపరచి ,స్తంబాలు పక్కకు మార్చిన తరువాత పనులు చేయాల్సి ఉండగా అసలు విధ్యుత్‌శాఖ అధికారులకే ఈ విషయం తెలియదం టున్నారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు జోక్యం చేసుకొని జరగపోయే ప్రమాదాలను అరికట్టాలని, విధ్యుత్ స్తంబాలను వెంటనే మార్పించాలనిప్రజలు కోరుతున్నారు.

## అభాగ్యులకు అండగా మన ఫౌండేషన్ అధినేత



**ఉదయగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలో మన ఫౌండేషన్ అభాగ్యులకు అండగా నిలుస్తుంది. ఏ ఒక్క అవసరం వచ్చిన ఆదుకునేందుకు మన ఫౌండేషన్ తమ వంతు సహాయంగా బాధితులకు ఆర్ధిక సహాయం చేయడంలో ఏ మాత్రం వెనుకాడటం లేదు. మండలంలో శుభకార్యాలకు అశుభకార్యాలకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మన ఫౌండేషన్ ఎప్పుడు ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటుంది. మండలంలోని కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి రామారావు కుమార్తె గుండె సమస్యపై అనారోగ్యంగా బాధపడుతున్న పాపకు మన ఫౌండేషన్ అధినేత టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి తమ వంతు సహాయంగా మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆటో బోల్తా కొట్టడంతో ఆటో డ్రైవర్ దేవేండ్ల రమణయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంట్లో ఉన్న ఆయనకు చికిత్స నిమిత్తం రూ.10వేలు రాగిపాటి బాల చెన్నయ్య వికలాంగుడుకు కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్ధిక సహాయం అందజేశారు. ఇలా అభాగ్యులకు తమ వంతు సహాయంగా ఆర్ధిక సహాయం అందజేస్తూ బాధితులకు అండగా నిలుస్తుంది మన ఫౌండేషన్ అంటున్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో మన్నేటి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో చదువు పట్ల శ్రద్ధ పెంపుదల



**ఉలవపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** శాఖా గ్రంధాలయంలో ప్రతి విద్యార్ధి చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని ఈ కార్యక్రమం వల్ల విద్యార్ధుల్లో చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు అన్నారు. గ్రంధపాలకుడు విద్యార్ధులతో ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు పుస్తకాలు చదివించారు. ఉలవపాడు శాఖ గ్రంధాలయానికి అనుబంధ సంస్థగా పని చేస్తున్న చాకిచర్ల లైబ్రరీలో లేబ్రేరియన్ రాణిమ్మ ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్ధులను భాగా చదివించి అనంతరం ఆటలుపాటల పోటీలను నిర్వహించారు.

## కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపే ప్రకటన చేయకపోవడం బాధాకరం



**ఉలవపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిన్న కందుకూరు పర్యటనకు రావడం వలన కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో వెంటనే కలిపే ఏర్పాటు చేస్తానని ప్రకటిస్తారని ప్రజలందరూ ఆశించారు తీరా ప్రకటన చేయకుండా సమయం వచ్చినప్పుడు చేస్తానని చెప్పటంలో ఆంతర్యం ఏమిటని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ఆదివారం ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చినా 100 రోజులలో కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలుపుతానని ఆనాడు ఎందుకు ప్రకటించాలని ప్రశ్నించారు. అలాగే ముఖ్యమంత్రి భారత్ పెట్రోలియం సంస్థ వారికి భూములు ఇవ్వండి ప్రజలకు మేలు జరుగుతుందని ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని శ్రీనివాసులు తెలిపారు. లక్ష కోట్లతో భారత్ పెట్రోలియం వారు ఫ్యాక్టరీలు నిర్మిస్తే ప్రజల బ్రతుకులు ఎలా బాగుపడతాయని ప్రశ్నించారు. ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి ఐదు వేల నుండి 6 ఎకరాల వరకు భూములు అవరమా అని ప్రశ్నించారు. సముద్ర తీరాన నూటికి ఎనభై మంది నిరక్షరాస్యులే అలాంటి వారికి ఉద్యోగ అవకాశాలు ఎలా కనిపిస్తారని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కందుకూరు నియోజకవర్గ పర్యటన ఆంతర్యం భారత్ పెట్రోలియం వారికి ప్రజల భూములు ఇచ్చి సహకరించాలని డైరెక్టుగా చెప్పకుండా ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని పెద్ద పరిశ్రమ ఏర్పడబోతుందని చెప్పడానికి కందుకూరు వచ్చారని ప్రశ్నించారు. చాప కింద నీరు లాగా మా బూములు సర్వే చేయడం ఏమిటని శ్రీనివాసులు అన్నారు. త్వరలో రామాయపట్నం, చాకిచర్ల, కరేడు ప్రజలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసి వినతిపత్రం సమర్పిస్తామని శ్రీనివాసులు తెలిపారు.

## విద్యుద్ఘాతానికి గురైన వ్యక్తి మృతి



**వింజమూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వింజమూరు మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన ద్రోణాదుల కృష్ణారెడ్డి(41) విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కృష్ణారెడ్డి ఉదయాన్నే తన పొలానికి నీరు కట్టేందుకు వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి పడిపోయాడు. ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో గ్రామంలోని వ్యక్తులు పొలానికి వెళ్లి చూడగా మోటారు దగ్గర పడిపోయి ఉండటం గమణించి దగ్గరకు వెళ్లారు. అప్పటికే ఆయన లేవలేని స్థితిలో ఉన్నాడు. విద్యుత్ షాక్ తగిలింది లేవలేదని వారికి చెప్పడంతో హుటాహుటీన ఆటోను పిలిపించి వింజమూరులోని ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ఇంటర్మీడియట్, చిన్న కుమారుడు పదవ తరగతి త్వరలోనే పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఇలాంటి బాధాకరమైన ఘటన జరగడంతో కృష్ణారెడ్డి భార్య సుమలత, కుమారులు కుటుంబ పెద్దను కోల్పోవడంతో శోకసంద్రంలో మునిగారు. వారి శోకాన్ని చూసిన గ్రామస్తులు కంటతడి పెట్టారు.

## సహా చట్టం పై అవగాహన పెంచుకోవాలి సామాజక వేత్త



**బిట్రగుంట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవనీతి ని నియంత్రించాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రజా స్వామ్యం లో అధికారం సొమ్ము ప్రజల దని పాలనా సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించుకున్నారు.2005 లో కేంద్ర ప్రభుత్వం ఈ సహా చట్టాన్ని తీసుకోరావడం జరిగింది అన్నారు.ఈ చట్టం అమలు చేసి 19 సంవత్స రాలు అయిందని తెలిపారు. ఈ సహా చట్టం ప్రకారం సెక్షన్ 4 ,1 బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కాత్యాలయం దగ్గర ఈ సమాచారాన్ని అందుబా టులో ఉంచాల న్నారు.అడిగిన సమాచారాన్ని పౌరులకు 30 రోజుల్లో ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం చేసిన. జాప్యం చేసిని 25000 ల రూపాయల వరకు అపరాధ రుసుము వేయొచ్చు అన్నారు . ఈ చట్టం అమలు జరపడం వలన పరిపాలన లో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు.

## ఆటో ప్రమాధబాదితులకు రూ.50వేలు చెక్కులు పంపిణీ

**కలిగిరి(కొండాపురం)పిబ్రవరి16, ప్రభాతవార్త;** ఇటీవల కొండాపురం మండలం వెలిగండ్లసమీపాన ఆటో, టాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన క్షత గాత్రులకు ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ,కాకర్ల ట్రస్ట్‌ద్వారా రు. 50వేల రూపాయలు చెక్కురూపంలో బాదిత కుటుంబాలకు అందజేశారు.రోజువారి కూలీలు ఆటోలో పనులకు వెళ్తుండగా ఇటీవల వెలిగండ్ల సమీపాన ఎదురుగా వచ్చిన టాక్టర్ డీకొన్న ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా పలువురు గాయాలపాలై వివిద ఆసుపత్రులలో వైద్యం పొందుతున్నారు. మృతిచెందినమహిళ కుటుంబానికి అప్పట్లో యంఎల్‌ఏ రు. 20వేలు తక్షణసహాయం అందజేయడమే కాకుండా ఆకుటుంబాన్ని పార్టీపరంగా ఆదుకుంటామని మాట ఇచ్చారు. పై ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గరికి ఒకోక్కరికి రు. 10వేలవంతున,మరోనలుగురికి 5వేలవంతున కాకర్ల ట్రష్టు తరపున ఆదివారం మండల టిడిపి నాయకుల చేతులమీదుగా బాదిత కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు యారం క్రిష్ణయ్య,తదితరనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెం మిరియం యానాది చౌదరి కుమార్తె పవిత్ర వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, పొడపాటి మహేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# రైతులు గుర్తింపు సంఖ్యకు నమోదు చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన రైతులు వారికి సంబంధించిన ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యకు తప్పక నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామ సచివాలయంలో ఆదివారం ఆమె గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ ప్రతి రైతుకు ఒక గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుందని, ఈ గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టర్ పోర్టర్‌లో నమోదు చేసి భూమి గల ప్రతి రైతుకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ విశిష్ట సంఖ్య వలన ప్రభుత్వం ద్వారా విడుదల చేసే సబ్సిడీలు, ఇతర గుర్తింపుకు పనిచేస్తుందన్నారు. రైతులు ఈసంఖ్య కోసం నమోదు చేసుకునేందుకు తమ ఆధార్ నెంబర్‌తో పాటు ఆధార్ అనుసంధానమైన ఫోన్ నెంబర్, పట్టాదారు పాసు పుస్తకం తీసుకుని వారి వారి గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులను కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. మొత్తం కోవూరు సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు ఈ విశిష్ట గుర్తింపుకు గానూ 13961 మంది రైతులను గుర్తించడం జరిగిందని, ఇప్పటివరకు 5649 మంది రైతులు ఈ సంఖ్య కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. మిగిలిన 8203 రైతులు ఈ నెల 28 లోగా తప్పక నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వెంటనే వారికి యునిక్ ఐడీ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చాద్విక, రైతులు ఉన్నారు.

# వైభవంగా సంకటహర చతుర్థి వేడుకలు



**కోవూరు,ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ వినాయక స్వామికి ఆదివారం సంకటహర చతుర్థి పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు ఉభయకర్తలు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్ర స్వామిలు ఉన్నారు.

# వైభవంగా హోమ కార్యక్రమాలు



**కోవూరు,ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డి నగర్‌లో వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో ఆదివారం పదవ వార్షికోత్సవం సందర్భంగా రుత్వికులు హోమం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహా పూర్ణాహుతి హోమంలో భక్తులు పాల్గొని విశిష్ట పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేపటారు. ఆలయ చైర్మన్ ఎం. చిన్నరమణయ్య, కళ్యాణ కార్యక్రమ ఉభయదాతలు రాజేంద్ర చౌదరి, రాహుల్ చౌదరి, అన్నదాన కార్యక్రమానికి ఉభయకర్తలుగా బి. చంద్రశేఖర్, చంద్రకళ దంపతులు వ్యవహరించారు.

# రైతు విభాగం అధ్యక్షులుగా కడివేటి శ్రీనివాసులురెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీకి సంబందించి రైతు విభాగం అధ్యక్షులుగా కడివేటి శ్రీనివాసులురెడ్డిని నియమిస్తు జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు తనపై అపార నమ్మకంతో ఇంతటి బాద్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగనమోహన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డికి, రాష్ట్ర వైసిపి అధికారప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామ న్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డికి ఆయన మిత్రులు, అభిమానులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# నారాలోకేష్‌కి టిడిపి నాయకులు ఘన స్వాగతం

**మనుబోలు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మనుబోలు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగాలి రామకృష్ణారెడ్డి ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్య మరియు ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ కి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు .స్వర్ణభారతి ట్రస్టులో మాజీ ఉపరాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడు విష్ణుమూర్తి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతు మనుబోలు సర్కిల్ జాతీయ రహదారిపై ఆగి పార్టీ నాయకులను,కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ప్రతి కార్యకర్తతో కరచాలనం చేశారు. మంత్రి కరచాలనంతో యువత ఉత్సహం చూపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ మాజీ జడ్‌పి చైర్మన్ చెంచలబాబుయాదవ్, మండల తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గోన్న ప్రతి నాయకులను కార్యకర్తలను టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ముప్పవరపు రిసెప్షన్ వేడుకలు



**వెంకటాచలం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** పూర్వపు భారత ఉపరాష్ట్రపతి, వెంకయ్య నాయుడు మనవడు దీపా వెంకట్ కుమారుడు, విష్ణు, సాత్విక రిసెప్షన్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హాజరై వధువు వరులను ఆశీర్వదించారు. స్వర్ణ భారత ట్రస్ట్ లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్రం నుంచి అనేకమంది మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు పొంగూరునారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, ఏమి రెడ్డి ప్రశాంత్ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, కాదు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** నెల్లూరు ఆదిత్య నగర్ 16 డివిజన్‌లో ఇటీవల వివాహమైన ప్రముఖ బిల్డర్ బొర్రావెంకటేశ్వర్ రెడ్డికుమార్తె స్నేహలత రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం స్థానిక నేతలతో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పలు విషయాలు పై ముచ్చటించారు. ఆయనతో పాటు మాజీ ఏఎంసి చైర్మన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైఎస్ఆర్‌సిపి 16వ డివిజన్ ఇన్‌చార్జ్ సగిలి జయరామిరెడ్డి, వైసిపి నాయకులు దశరధరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్యమ తల్లి సేవలో మాదాసు దంపతులు



**కలువాయి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కలువాయి మండలంలోని తోపుగుంట అగ్రహారం గ్రామ దేవత శ్రీ సత్యమ్మ తల్లిని ఆదివారం మాజీ శాసన మండలి సభ్యులు,మాదాసు గంగాదరం,నళినమ్మ దంపతులు దర్శించుకున్నారు. శ్రీసత్యమ్మ తల్లికి పాల పొంగళ్ళు కార్యక్రమాన్ని గ్రామంలో పెద్దఎత్తున నిర్వహించగా ఈ వేడుకలలో మాదాసు దంపతులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం గ్రామస్తులు లలితా పారాయణం బృందం సభ్యులు మాదాసు దంపతులను ఘనంగా సత్కరించారు. అగ్రహారం,తోపుగుంట గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు మాదసు చేసిన సేవలను పలువురు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ప్రసన్నకుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన షకిలాబేగం



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపంచాయితీ వైసిపి విభాగం మహిళా అధ్యక్షురాలుగా ఎంపికైన సందర్భంగా షేక్.షకిలా బేగం వైసిపి రాష్ట్ర అధికారప్రతినిధి మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని కలిసి పూలమొక్కను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అణుగుణంగా ముందుకు వెళ్ళాలని సూచించారు.

# శ్రీసత్యమ్మ తల్లికి పండు వాతావరణంలో పాల పొంగళ్ళు



**కలువాయి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కలువాయి మండలంలోని తోపు గుంట అగ్రహారం గ్రామ శక్తి స్వరూపిణి శ్రీసత్యమ్మతల్లికి పండుగ వాతావరణంలో పాల పొంగళ్ళు కార్యక్రమాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. మండలంలోని అగ్రహారం గ్రామంలో ఆదివారం 27 వ వార్సికోత్సవంలో భాగంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి అమ్మవారికి సారెను సాంప్రదాయ బద్ధంగా తప్పెట్లతో ఉరేగింపుగా భారీ బాణా సంచిని కాలుస్తు అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. ఆలయం ముందు పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నివేదన చేశారు. విశేషమైన రకరకాల పూలతో అమ్మవారి దేవస్ధానం నందు ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. ఏడాదికి ఒకసారి నిర్వహించే ఈ పాల పొంగళ్ళ కార్యక్రమంలో గ్రామంలోని ఆడపడుచులు,దూర ప్రాంతాలకు వెళ్ళిన గ్రామ వాసులు గ్రామానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొని మొక్కులు తీర్చుకున్నారు. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరం,నళినమ్మ దంపతులు,సోమశిల ప్రాజక్టు చైర్మన్ ఏలూరు కేశవ చౌదరితోపాటు పలువురు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారి ఆశీర్వచనాలను పండితులు అందజేశారు. మధ్యహ్నం చెన్నుపాటి మాల్యాద్రినాయుడు,రమణమ్మ దంపతులు మదుమోహన్-శిరిషా దంపతులు వారి కుటుంబసభ్యు ల ఆద్వర్యంలో 3 వేల మందికిపైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గోని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# ఆగి వున్న కంటైనర్‌ని ఢీకొని వ్యక్తి మృతి



**మనుబోలు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** స్నేహితుడి అంతిమయాత్రకు వెళుతు తిరిగిరాని లోకాలకు వెళ్ళిన సంఘటన ఆదివారం మనుబోలు మండలం కొమ్మల పూడి క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహ దారిపై చోటు చేసుకుంది. కొమ్మలపూడి క్రాస్‌రోడ్డు వద్ద లారీ ఆక్సిల్ బ్రేక్ అవడం వల్ల ఆగి ఉన్న కంటైనర్‌ని సింగరాయ కోండ నుండి శ్రీ కాళహస్తికి తన స్నేహి తుడి అకాల మరణం కారణంగా చివరి చూపు చూసుకునే దానికి తన స్నేహితుడుతో కలిసి బైక్ మీద వెలుతు కంటైనర్‌ని ఢీకొని ముదిపట్ల రాజేష్‌నాయుడు ( 34) తలకు బలమైన దెబ్బ తగలడంతో అక్కడిక్కడే మృతి చెందగా మృతిడి స్నేహితుడైన పెరిమెడి మునిశేఖర్ తలకు గాయాలై కాలు విరిగి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. మృతుడు బందారుపల్లి గ్రామం ఏర్పడు మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సింగరాయకొండలో డోర్ డిజైన్ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. ఇతనిది ప్రేమవివాహం ఇద్దరు చిన్నపిల్లలు కూడా ఉన్నారు. సంఘటన్నా స్ధలాన్ని స్ధానిక ఎస్ఐ రాకేష్ పరిశీలించి మృతదేహాన్ని క్షతగాత్రులను 108లో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈసందర్బంగా ఎస్ఐ మాట్లాడుతు ద్విచక్రవాహనం నడిపేవారు వెనుక కూర్చున్న వారు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఈ ప్రమాదంలో కూడా మృతుడు క్షతగాత్రుడు ఇద్దరు హెల్మట్ ధరించలేదని ఒక వేళ హెల్మట్ దరించి ఉంటే ప్రాణ నష్టం జరిగి ఉండేది కాదేమెనని అన్నారు.

# వైసిపి అధికారి ప్రతినిధి ప్రసన్నను కలిసిని ఐటి విభాగం అధ్యక్షులు ఇలియాజ్



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ వైసిపి విభాగం ఐటి అధ్యక్షులు ఇలియాజ్ వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తనపై నమ్మకంతో ఇంతటి బాద్యతను అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డి,నగర అధ్యక్షులు షేక్ .షాహుల్‌కి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# హర్యానా గవర్నర్‌ను సత్కరించిన జనసేన నేత నూనె



**నెల్లూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** విద్య హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ నెల్లూరు పర్యటన భాగంగా ఆదివారం ఆయనకు జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున ఘన స్వాగతం పలికారు. నగరంలోని పప్పుల వీధిలో లోని యడ్లపల్లి వెంకటేశ్వర్లు మున్సిపల్ స్కూల్లో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను దత్తాత్రేయ ఆవిష్కరించారు. అనంతరం ఆయనను నూనె మల్లికార్జున యాదవ్ శాలువాతో సత్కరించారు. నూనె మల్లికార్జున యాదవ్ బండారు దత్తాత్రేయ సేవలను కొనియాడారు. భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన ఆయనకు సరైన గౌరవం దక్కిందన్నారు. అలాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. పార్టీ కోసం నిబద్ధత నిజాయితీతో పనిచేశారని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో బండారు దత్తాత్రేయ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షి ంచారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన వేమిరెడ్డి దంపతులు



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** నూతన దంపతు లైనటు వంటి కందుల అజయ్ కుమార్ రెడ్డి కుమార్తె తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి, నూకా సుధాకర్ రెడ్డి కుమారుడు అన్వేష్ కుమార్ రెడ్డిలకు నెల్లూరు నగరంలో అనిల్ గార్డెన్స్ కళ్యాణ వేదికలో జరిగిన వివాహానికి నెల్లూరు పార్లమెంటు సభ్యు లు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, దంపతులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి ఎం. వెంయ్యనాయుడు మనుమడు వివాహరిసెప్షన్ కార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఆదివారం వెంకటాచలంలోని స్వర్ణ భారతి ట్రస్టుఆవరణంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుని కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. దీప వెంకట్, నారా లోకేష్, ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, కామినేని శ్రీనివాసరావు, ఇతర ముఖ్యులు ఉన్నారు.

# ఘనంగా వరసిద్ధి వినాయక స్వామి కళ్యాణం



**కోవూరు,ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ కాటంరెడ్డి రామచంద్రరెడ్డి నగర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో ఆదివారం 10వ వార్షిక మయహోత్సవం సందర్భంగా సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామికి కళ్యాణ కార్యక్రమాన్ని కడుకమనీయంగా నిర్వహించారు. ఆదివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఏకాదశ మహా రుద్రాభిషేకం, కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ కార్యక్రమం విశిష్టతను రుత్వికులు భక్తులకు వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని దేవస్థానం చైర్మన్ మంచా చిన్న రమణయ్య ఆధ్వర్యంలో విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో పనిచేయాలి



**కోవూరు,ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** చిలకలూరిపేట మున్సిపాలిటీ వార్డు పరిధిలో ఉన్న ముఖ్య నాయకులతో ఆంధ్రప్రదేశ్ ఎన్వి రాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మె ల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా ప్రతి ఓటరును అభ్యర్థించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా మంచి నిర్ణయాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆయన చిలకలూరిపేట మున్సిపాలిటీ వార్డు పరిధిలో పలువురు నాయకులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నేతలు సమత్‌ఖాన్, రవి, నియోజకవర్గ కోఆర్డినేటర్ సదాశివ, కరిముల్లా, తదితరులు ఉన్నారు.

# రైతులు సహకరించాలి



**కోవూరు,ఫిబ్రవరి 16ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలానికి సంబంధించి పశు గణన కార్యక్రమం ఆదివారం నాటికి 87 శాతం పూర్తి కావడం జరిగిందని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పశు సహాయకులు చేపట్టే ఈ పశు గణన కార్యక్రమానికి రైతులు తమవంతుగా పూర్తిస్థాయిలో సహకారం అందించాలన్నారు. ఈ పశుగణన పూర్తయితే రైతులకు కూడా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం విడుదల చేసే పథకాలు అర్హత కలిగిన పాడి రైతులకు అందించేందుకు ఈ గణన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటివరకు కోవూరు మండలంలో 22123 పాడి పశువులకు, మేకలకు, గొర్రెలకు పశు గణన చేపట్టాల్సి ఉండగా ఇప్పటివపకు 19579 కి పశు గణన చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 14079 పశువులకు చేపట్టాల్సి ఉండగా 12203 చేపట్టడం జరిగిందని, మిగిలిన రైతులు కూడా తమవంతూ సహకారం అందించాలన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ స్వాగతం



**వెంకటాచలం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. రాష్ట్ర పౌరసర్పాల శాఖ డైరెక్టర్ ఏమి రెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో, టోల్ ప్లాజా వద్ద మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బృందావనం వస్త్రవ్యాపారి "చక్కా" భారీ చోరీ ఏమైంది..?

## 22 నెలలు అయినా దుండగుల జాడ తెలియలేదా..

### కావలిని పట్టిపీడిస్తున్న చోరీల ఉదంతాలు

**కావలి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** పటిష్ఠమై సిసి కెమారాల పహారాలో ఉన్న కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రముఖ వస్త్రవ్యాపారి చక్కా సూరి నివాసంలో భారీచోరీ జరిగి నేటికి 22 నెలలైంది. దాదాపు బాధితుల లెక్కప్రకారం 2 కోట్ల రూపాయల మేరకు నగలు, నగదు, వెండి చోరీకి గురైన ఉదంతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో తీవ్రసంచలనం సృష్టించింది. 2023 సంవత్సరం ఏప్రిల్ 16వ తేది దుండగులు చాకచక్యంగా నగలు, నగదు, వెండి వస్తువులను అపహరించారు. ఈ నివాసంలో ఇంట్లో ఒక రూమ్‌లో చక్కా సూరి దంపతులు, మిద్దెపైన కుమారుడు దంపతులు నిద్రిస్తున్న సమయంలో దుండగులు చేసిన ఈ భారీచోరి అందరిని విస్మయానికి గురిచేసింది. పోలీసుశాఖలో ఈ చోరి ఆ నాడు ఓ సవాల్‌గా మిగిలింది. ఇంటి తలుపులు తెరిచి యినుపపెట్టెలో భద్రపరిచిన నగలన్నీ దోచుకెళ్లారు. ఆ నాడు బాధ్యతలు చేపట్టిన వెంటనే జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, వివిధ పోలీసు అధికారులు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. పోలీసు జాగిలాలు వచ్చాయి... వెళ్లాయి. క్ల్యూస్‌టీమ్ బృందాలు వేలుముద్రలు సేకరించుకుని వెళ్లారు. అంతేకాకుండా, ఈ బృందావనం హౌసింగ్ కాలనీలో సెక్యూరిటి కూడా రౌండ్ ది క్లాక్ పహారాకాస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో జరిగిన ఈ చోరీ కావలిని అతలాకుతలం చేసింది. అయితే, దుండగులు అక్కడున్నారు, ఇక్కడున్నారు, అంటూ బాధితునిచేత ఖర్చు అయితే పెట్టించారు తప్ప ఫలితం లేకపోవడంతో చక్కా సూరి కుటుం బసభ్యులు నిరాశ, నిర్వేదనలో కొట్టువిట్టాడుతున్నారు. ఈ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాకు వచ్చిన జిల్లా ఎస్పీలందరిని బాధిత కుటుంబసభ్యులు కలిసి వేడుకోలు మాత్రం జరుగుతుంది. ప్రస్తుత జిల్లా ఎస్పీని కలిసినట్లు లేదని ప్రచారం. ఈ నియోజకవర్గాన్ని ఆ నాటి నుంచి నేటి వరకు పరిపాలిస్తున్న పాలకుల చుట్టూ తిరుగుతూ ప్రాధేయపడడం కూడా జరిగింది. చోరీ జరిగి రేపు ఏప్రిల్ మాసానికి 2 సంవత్సరాలు పూర్తికావస్తుంది. అసలు దుండగుల ఆచూకి దొరికిందా, లేదా అన్నది ప్రశ్నార్థకంగానే మిగిలింది. చక్కా సూరీ కుటుంబసభ్యులు నిత్యం ఆ సంఘటనను తలుచుకుంటూ ఆవేదన చెందుతున్నారు. జిల్లా ఎస్పీ ఈ భారీ చోరీని ఛేదించి బాధితులకు ఊరట కల్పించి పోలీసుసత్తా చాటిచెప్పాలని కావలి ప్రజానీకం కోరుతున్నారు. ఈ చోరీ ఇలా ఉంటే మరో రెండు భారీ చోరీలు కూడా అటకెక్కాయని ప్రచారం సాగుతుంది. కావలి కోర్టు సెంటర్‌లో నివసిస్తున్న గోల్డ్‌వ్యాపారి అమరా సుబ్బారావు నివాసంలో ఆ నాడు భారీగా బంగారు వస్తువులు చోరీచేశారు. ఈ చోరీలో కూడా అతీగతీ లేకపోవడంతో అధికారులచుట్టూ తిరిగి బాధితుడు విసిగి వేసారిపోయాడు. అంతేకాకుండా కావలి పాతవూరులో కేతిరెడ్డి రామకోటారెడ్డి నివాసంలో దుండగులు ఇంట్లోకి జొరబడి దోపిడిచేశారు. ఆ నాడు కోట్లల్లో ఆభరణాలు చోరీకి గురయ్యాయి. రైతు నాయకుడు కేతిరెడ్డి రామకోటారెడ్డికి అన్ని పార్టీలలో అపారమైన పరపతి కలిగిన బంధువర్గం ఉంది. అయినా, ఆయన నివాసంలో జరిగిన చోరీ నేటికి మిస్టరీగానే మిగిలింది. ఈ చోరీ సంఘటన ఆయనను కోలుకోకుండా చేసింది. ఈ రెండూ భారీ చోరీల ఖాతాలోనే చక్కా సూరి చోరీ కూడా చేరుతుందా అంటూ కావలి ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

